ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్ర వారము, ఫిబ్రవరి 23, 2007

**12 వ శా. స._ IX స. వాల్యూం -- II నంబరు --1**

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 4

## FRIDAY, THE 23rd FEBRUARY, 2007

**12 L.A. IX S. VOL-- II No. - 1**

**4 - Phalgun, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : ఏడవ రోజు )
శుక్రవారము, ఫిబ్రవరి **23, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా కార్యక్రమము
4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము – 1)
5. నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము – 2)
6. సభా కార్యక్రమము

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Sri Yanamala Ramakrishnudu garu and others regarding issuance of GO 938 restricting the freedom of Press contrary to Article 19 is disallowed.

The Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding media policy of the Government in the context of issue of GO 938 is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding the need to issue special directions to the Girijan Corporation by the Government for fixation of minimum support price for Tamarind and bridging the gap between procurement price and market price is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding the need to withdraw GO 938 issued to control the Media is disallowed.

The Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahib and others regarding issuance of GO 938 to control the activities of print and electronic media is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding issuance of GO 938 to monitor the news published in the print and electronic media is disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding the need to recognize PMP and RMP Doctors by providing special training is disallowed.

The Adjournment Motion given notice of by Sri L. Raja Rao garu regarding the availment of special concessions meant for SCs and STs by others producing false caste certificates is disallowed.

Hon'ble Members are aware that నిన్న మనం లేవనెత్తిన అంశాన్ని కూడా ఈ రోజు 304లో మీరు చెప్పారు. మార్గదర్శి ఫైనాన్స్ గురించి నిన్న మీరు చెప్పారు. ఈ రోజు మొదటి 304లో వుంది. నిన్న మీరు అడిగారు. ఈ రోజు 304లో ఒకటి లిస్ట్ అయి వుంది. ఆ అవకాశాన్ని మీరు ఉపయోగించుకోండి. రెండవదేమిటంటే ఈ రోజు బడ్జెట్ డిస్కషన్‌కు సంబందించి మూడవ రోజు. దానిలో కూడా మాట్లాడడానికి అవకాశాలు వున్నాయి. Kindly co-operate.

(Interruptions)

Now, Question-Hour. After Question-Hour. One minute. దయచేసి కూర్చోండి. Legislative Affairs Minister గారూ,.ఎందుకంటే నిన్న ఒక నిర్ణయం తీసుకున్నాము. On Margadarsi you wanted discussion and it is listed. Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, ....

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి  అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) : అధ్యక్షా,  మేము అడిగేది పత్రికా స్వేచ్ఛ గురించి అడిగాము. ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ మార్గదర్శి మీద ఇవ్వలేదు. మీరు అక్కడ కూర్చొని మార్గదర్శి అంటే ఎట్లా?  మా మీద బురద వేస్తే మంచిది కాదు. సభాపతిగా మంచిది కాదు.  మార్గదర్శి మీద మేము అడగలేదు.  మీరు అక్కడ కూర్చొని మార్గదర్శి అంటారు.

MR. SPEAKER: I have made it very clear. మీరు ఒకసారి కూర్చోండి. నేను చెబుతాను. You please sit down.  Narendra Kumar garu, will you please sit down? Let me clarify. మీకు అంత ఆవేదన ఎందుకు? I will clarify it.  Will you please listen to what I have to say? నిన్న ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ వచ్చింది. ఈ రోజు .........

(Interruptions)

Kindly understand. This is not proper.  You have to co-operate when I am trying to bring the House to order.    Please sit down.  You cannot demand like that.  Please sit down.  If you want the House to be in order I cannot help it.  You cannot deliberately interrupt when I am speaking.  నరేంద్ర గారూ, స్పీకరు గారు కూడా మాట్లాడకుండా వుండాలంటే మంచి పద్ధతి కాదు.  You kindly understand.  This is not proper.  I am trying to make it very clear. మార్గదర్శి పైన  Indirect attack on freedom of the Press అనే మాట నిన్న వచ్చింది.  I have already taken it as 304.  On today's the Minister for Legislative Affairs is speaking.  Please sit down.

శ్రీ  డి. నరేంద్ర కుమార్ :  అధ్యక్షా, మీరు అక్కడ కూర్చొని చెబుతున్నారు. మేము చెప్పే అభిప్రాయాన్ని మీరు వినాలి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నిన్న ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ వచ్చింది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ :  మేము మార్గదర్శి పైన ఇవ్వలేదు.  పత్రికా స్వేచ్ఛ మీద అడిగాము.

మిస్టర్ స్పీకర్ : నిన్న మార్గదర్శి పైన ఇచ్చినప్పుడు ఇదే ఇస్యూ వచ్చింది. ఈ రోజు జీ.వో. పైన ఇచ్చారు. నిన్న ఇచ్చిన ఇస్యూని I have already taken up as 304.

( అంతరాయం )

Narasimhaiah garu, please sit down.  You please sit down.  Let the Minister complete.

శ్రీ డి. నరేంద్ర కుమార్ :  మేము నిన్న ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ దేని పైన ఇచ్చామో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దయచేసి నరేంద్ర కుమార్ గారు యువకులు కాబట్టి ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు ప్రస్తావన చేసినటువంటి విషయం freedom of press. ఈ రోజు ఎడ్జెర్న్‌మెంట్ మోషన్‌లో ఇచ్చినప్పుడు నాకు అర్థం అయింది. దాని పైన పరిమితంగా నేను జవాబు చెప్పేదానికి ప్రయత్నిస్తున్నాను. నిన్న ఒక జీవో జారీ అయినట్లుగా నిన్నటి రోజున ప్రభుత్వానికి తెలిసిన మరుక్షణమే ఆ జీవోను .........

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

డా.యన్. జనార్థన రెడ్డి (నాగర్‌కర్నూలు) : ప్రభుత్వానికి తెలియకుండా జీవో జారీ అయిందా?

MR. SPEAKER: It is not proper. Let me complete. He is trying to enlighten the House.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారు ఏదైనా ప్రస్తావన చేయడం, మేము జవాబు చెప్పే దానికి అవకాశం ఇచ్చి ....

( అంతరాయం )

ఒక్క నిమిషం అయినా ఓపిక వుండాలి. నరసింహారెడ్డి గారు కూడా గౌరవనీయులు, మంత్రిగా కూడా పని చేశారు. ప్రభుత్వంలో అనేక శాఖలు వుంటాయి. కొన్ని శాఖలలో జీవో ను ఏదో ఒక అధికారి చేత ఒక స్థాయిలో ఇవ్వబడుతుంది. ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రానికి అధిపతిగా వున్నప్పుడు వారి నోటీసుకు రాగానే ఇమ్మీడియట్‌గా ఇది సవ్యంగా లేదనే అభిప్రాయముతో జీవోను విత్‌డ్రా చేసి ....

( అంతరాయం )

ఏ స్థితిలో జరిగింది, ఎవరు చేశారు, ఎందుకు చేశారు అనే వాటిని చూస్తున్నాము. దీనిని మీరు దయచేసి అర్థం చేసుకోండి. పత్రికా స్వేచ్ఛ మీద ఎప్పుడూ కూడా గౌరవం వున్న పార్టీ ఇది.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు డా.యన్. జనార్థన రెడ్డి గారి నుండి అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : గౌరవనీయులు యన్. జనార్థన రెడ్డి గారికి బొత్తిగా కంట్రోలు లేకుండా పోతుంది. వారు మాట్లాడింది మేము విన్నాము. తిరిగి నేను మాట్లాడుతుంటే అసలు వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా ...

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

ఏం ప్రవర్తనండి, ఏం ప్రవర్తన?

( అంతరాయం )

MR. SPEAKER : This is not proper. జరిగిన సంఘటనను సభ దృష్టికి తీసుకువచ్చారు. పూర్తి చెయ్యనివ్వండి వారిని.

శ్రీ కె. రోశయ్య : సర్, వారు మంత్రిగా కూడా చేశారు. చీఫ్ సెక్రటరీ ఇచ్చినా, ఎవరు ఇచ్చినా ముఖ్యమంత్రి గారి నోటీసుకు రాగానే ........

( అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః ఈ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ జీవో తీసుకువచ్చారు.

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య ః రాను, రాను అసెంబ్లీని యన్. జనార్ధన రెడ్డి గారూ ఏదో కుస్తీకి గోదాగా మార్చే దానికి ప్రయత్నం చెయ్యకండి. ప్రతి మాటకూ అడ్డం తగలడం, వచ్చీ రాగానే నిబంధనలకు అడ్డంగా మాట్లాడడం, ఇది ఎక్కడి పద్ధతండీ? మీరు కూడా మంత్రిగా చేశారు. చాలా గౌరవనీయులు, ఉన్నతమైన చదువులు చదువుకున్న వారు. చదువు పెద్దగా లేని మాలాంటి వారికి చెప్పాలి. మీరు మాట్లాడుతుంటే విన్నప్పుడు, తిరిగి నేను ఫైర్ పర్మిషన్‌తో రెండు మాటలు చెబుతూ వుంటే మధ్య, మధ్య ఏమిటిది? జీవోను విత్‌డ్రా చేయడం జరిగింది. ఏ పరిస్థితులలో జారీ చేయడం జరిగిందనేది ఎంక్వయిరీ చేస్తున్నాము. ఇది సవ్యంగా లేదనే భావనతో వెంటనే ముఖ్యమంత్రి గారి నోటీసు కు రాగానే దానిని విత్‌డ్రా చేయడం జరిగింది.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః ప్రభుత్వానికి తెలియ కుండా జీ.వో. వచ్చినందుకు సిగ్గుపడాలి.

శ్రీ డి.నరేంద్రకుమార్ః ప్రభుత్వానికి సిగ్గులేదు... సిగ్గులేదు... సిగ్గులేదు...

(అంతరాయం)

ఉ.8.40

MR. SPEAKER: Now, Question-Hour. The matter is clarified now. We will take up the Question-Hour. You have given Adjournment Motions protesting the G.O. The Government said that the GO is withdrawn. It is under enquiry. We will go to Question-Hour now. Already, ten minutes time is over. We will take up Question-Hour. That is enough. Q. No. 7027.

(Interruptions)

Now, the Minister has made the issue very clear. The GO is withdrawn. The matter is under enquiry. Let the enquiry come up. You have other options to raise the issue again. Now, we will go to Question-Hour. Already 10 minutes is over.

శ్రీ కె. రోశయ్య ః నరేంద్ర గారూ, ఒకటికి నాలుగు సార్లు మీకు సిగ్గు కూడా లేదు, సిగ్గు కూడా లేదని అంటున్నారు. ఎవరికి సిగ్గు లేదో తెలుస్తుంది. ఈ జీవోను చదువుకొని, అర్థం చేసుకొని ముఖ్యమంత్రి గారు ఇచ్చారా? లేక ఎవరు ఇచ్చారనేది తెలుసుకో. ఆ మాత్రం చదువు రాకపోతే ఎవరిచేతనైనా చదివించుకో. నోటికి హద్దు లేకుండా సిగ్గు లేదు, సిగ్గు లేదని అంటున్నారు. ఎవరికి సిగ్గు లేదో అందరికీ తెలుసు. సిగ్గు లేదని అన్నావు. సిగ్గు మాకు కాదు, సిగ్గు మీకు లేదు. శాసనసభ సమావేశములు అసలు జరుగకుండా ......

( అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః మీరు సిగ్గు పడాలి. ఈ జీవో ఎవరు ఇచ్చారు? ఈ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగిన సమావేశం ఆధారంగా ఈ జీవో ఇచ్చారు. రోశయ్య గారు సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. ఏమి సార్ ఇది?

డా. యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, రేపు ప్రొద్దున మీకు కూడా అవమానం జరుగుతుంది.

( అంతరాయం )

MR. SPEAKER: Now, we will leave it there. No more on that. Now, Question-Hour. Q.No. 7027.

(Interruptions)

That is enough. Please take your seats. Question-Hour.

SRI K. ROSAIAH: Sir, one thing. మామూలుగా సస్పెన్షన్ అని ఎవరో అన్నారు. సస్పెన్షన్ కాదు. G.O. Rt. No. 980. దయచేసి నోట్ చేసుకోండి. Dated 22.2.2007. The orders issued in G.O read above ie., G.O. Rt. No. 980 stands cancelled.

MR. SPEAKER: Now, that is enough. Now, Question-Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కృష్ణా నది వరద గట్ల పునర్నిర్మాణం

ప్రశ్న నెం. 61(7027)

Sri M. Buddha Prasad (Avanigadda) – Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) The steps being taken by the Government for the reconstruction of flood banks of River Krishna and the sea bank (K.E.T Bank); and
(b) If so, the time by which these works will be started?

**MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION: (SRI P. LAKSHMAIAH):**

(a) Proposals for taking up improvements to the existing Left and Right flood bank at a cost of Rs. 88.86 crores and Rs. 84.07 crores totaling to Rs. 172.93 crores with a provision to form double land road are formulated. Further, proposals for restoration of Krishna Eastern Tidal Bank (K.E.T. Bank) at a cost of Rs. 22.33 crores are under consideration.
(b) It is expected that the above works will be started during the financial year 2007-2008.

(Interruptions)

## సభా కార్యక్రమము

MR. SPEAKER: The matter is very clear. మీరు ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. On the Adjournment Motion the matter is struck down by the Government. The matter has been struck down by the Government. It has been clarified. The matter is closed. If you want to talk anything further you avail other options. Under different rules you give notice and I will examine.

(Interruptions)

They have reacted. The G.O is withdrawn. If you want to speak anything further you give me notice and I will examine. Now, Question-Hour. After Question-Hour I will allow you under different rule. Not now. I am only requesting the Members. The Government has clarified. It has withdrawn the G.O.

(Interruptions)

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన జరిగిన సమావేశములో చీఫ్ సెక్రటరీ గారు ఇచ్చిన జీవో ఇది. ఎవరో అనామకులు ఇచ్చింది కాదు.

MR. SPEAKER : You give me notice under different rule and I will examine it. I will allow it. Nothing more on that now. Now, Question-Hour. We have to take up the Question-Hour, which is important. You give me notice and I will examine it. But, not now. The matter is very clear. You give me a notice. I will examine it. Yes. I will allow discussion on that. If you give notice I will allow discussion on that. Now, we are on Question-Hour. ఇప్పుడు నేను ఛైర్ నుండి అప్పీల్ చేస్తున్నాను. Kindly co-operate. విజయరామారావు గారూ, మనం ఎన్నిసార్లు అనుకున్నాము. We have to take up the Question Hour, which is important. నిన్న కూడా మీరు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో ప్రశ్నోత్తరాలు పోతున్నాయని అన్నారు. ఈ రోజు కూడా చెప్పారు కదా. ఫర్‌దర్‌గా చర్చ కావాలంటే you give me a notice and I will examine it. But not now.

శ్రీ యం. బుద్ధప్రసాద్ ః అధ్యక్షా, ఇది కృష్ణా నదీ వరద బాధిత ప్రాంతాలకు సంబంధించినటువంటి అత్యవసరమైన ప్రజా ప్రాముఖ్యం .....

(అంతరాయం )

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) ః సభను తప్పు దోవ పట్టించకండి.

మిస్టర్ స్పీకర్ ః నరేంద్ర కుమార్ గారూ, ఏమిటండీ మీరు. నేను చెబుతున్నాను. I am telling you, what is this. అది లేదు, ఇది లేదు అని నిలబడితే ఎట్లా? If you want to speak further on that you give me notice. దాని పైన చర్చ కావాలంటే You give me notice and I will admit it. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌అలౌ అయిన తరువాత మీరు మాట్లాడాలంటే if you want a discussion, you give me a notice. వారు మాట్లాడారు, నేను మాట్లాడాలని అంటే మరలా చర్చ జరపడం అనేది వుండదని నేను స్పష్టంగా చెప్పాను.

(Interruptions)

You give me notice and I will examine it. But, not now. The Adjournment Motion has been disallowed. You wanted the Government to react. The Government reacted. The matter is closed. Now. Question-Hour. That is enough. It is not proper. I am telling you. What is this? You have to take your seat. You give me a notice. You give me notice.

(Interruptions)

What is that I am saying? The Adjournment Motion is disallowed. If you want discussion you give me notice. It will not be allowed. You wanted the Government to react. The Government reacted. I will allow it. But, not in this form. The House will run through certain rules and regulations. You give me notice and I will examine it. But, not

in this way. If you are not happy and satisfied you give me notice and I will examine it. Now, we will leave it here. 20 minutes we lost.

(Interruptions)

Narasimhaiah garu, this is not good practice. మనం లోపల కూడా అనుకున్నాము. ఇప్పుడు నేను మొదటే చెప్పాను. ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ డిస్అలౌ అయినప్పుడు Nothing will be allowed. You give me notice and I will allow it. We already lost 20 minutes.

ఉ.8-50

We lost twenty minutes. ఇప్పటికే 20 నిమిషాలు నష్టపోయాం . ఈరోజు బడ్జెట్ డిస్కషన్ మీద మూడవరోజులో ఉన్నాం .

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వంలో జీవోలు డిఫరెంట్ లెవెల్స్‌లో ఇస్యూ అవుతాయి. కొన్ని అసిస్టెంట్ సెక్రటరీ లెవెల్‌లో, కొన్ని సెక్రటరీ లెవల్‌లో మరికొన్ని ఛీఫ్ సెక్రటరీ లెవెల్‌లో ఇస్యూ అవుతాయి. అన్ని జీవోలలో in the name of the Governor అని కూడా వస్తాయి. కానీ ఇస్యూ చేసేది ఒక అసిస్టెంట్ సెక్రటరీ . ఆ విధంగా ఈ పర్టిక్యులర్ జీవో కొంత ఇబ్బందికంగా ఉందని నిన్ననే సాయంత్రం ఎనిమిది గంటల సమయంలో నా దృష్టికి వచ్చిన వెంటనే ఈ జీవోను విత్‌డ్రా చేయడం, క్యాన్సిల్ చేయడం చేశాం . We are getting it enquired into. ఏవిధంగా, ఎందుకు ఇస్యూ అయిందని, what is the background అని తెలుసుకుంటున్నాం . ఏది మంచి, ఏది చెడు అని తెలుసుకుంటున్నాం . ఆ జీవోలో మొట్టమొదటి మీడియా రివ్యూ మీటింగ్, మీడియా వాచ్ జరిగిందని వచ్చింది. నాకు గుర్తున్నంతవరకు గడచిన నాలుగైదు మాసాలలో ఎప్పుడూ జరగలేదు. We are getting it enquired into. ఆ ఎంక్వయిరీ పూర్తైన తర్వాత మంచి, చెడు, పూర్వాపరాలు చూసి whatever is to be done, we will do it. ఊరికే లేని దానిని ఇస్యూ చేయడానికి ఎందుకు ప్రయత్నం చేస్తున్నారు. Whatever GO has come, ఆ జీవో కొంత ఇబ్బందికంగా ఉందని నా దృష్టికి వచ్చిన వెంటనే విత్‌డ్రా చేయించాము. What else can anyone do?

డా.ఎన్.జనార్ధన్‌రెడ్డి: సర్, మనకు 1947లో స్వాతంత్ర్యం వచ్చింది. 1950లో లిఖిత రాజ్యాంగం రాసుకున్నాం . రాజ్యాంగంలోని 19 1(ఎ) ఏమిచెబుతున్నదంటే "freedom of speech and expression" గురించి చెబుతుంది. దీనికి భిన్నంగా "permission to the Special Commissioner, Information & Public Relations to forward defamation cases for legal action" was given. ఈ ఆర్డర్ కూడా చాలా క్లియర్‌గా ఉంది. "Media Watch chaired by the Hon'ble Chief Minister reviewed about certain news items published, telecast in print and electronic media with ulterior motive of tarnishing the image of the Government." సర్, దీనిలో ముఖ్యమంత్రిగారికి పూర్తిగా సమాచారం ఉండే ఇచ్చినట్లు దీనిలో క్లియర్‌గా ఉంది. జీవో జారీ చేసినది ఛీఫ్ సెక్రటరీ శ్రీ జె.హరినారాయణగారు. "Government after careful examination hereby accord permission to Special Commissioner, Information & Public Relations to lodge a complaint." ప్రభుత్వమంటే ఎవరు? మినిస్టర్ లేకుండా ప్రభుత్వం కాదు. Secretary is not the Government. It is only the Minister. జీవో జారీ చేసినది కూడా సాధారణ పరిపాలనా శాఖ. ఆ శాఖ ముఖ్యమంత్రిగారి పరిధిలోనే ఉంది కాబట్టి ముఖ్యమంత్రి గారే దీనికి బాధ్యులు. ముఖ్యమంత్రిగారు సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారు. రైతుల ఆత్మహత్యల మీద వాచ్ లేదు. ఇది మీడియా వాచ్ కాదు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న విషయం మీద వాచ్ లేదు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ నోముల నర్సింహ్మయ్య (నకిరేకల్)ః అధ్యక్షా, తమరు వాయిదా తీర్మానాలను తిరస్కరించారు. దాని తరువాత మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. దీనిలో ఒకటి ప్రధానమైనది. ఇప్పుడు శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. It is going on. తమరికి మిగిలిన అంశాలన్నీ బాగా తెలుసు. "The Media Watch chaired by Hon'ble Chief Minister reviewed about certain news items published, telecast in print and electronic media with ulterior motive of tarnishing the image of the Government" అంటున్నారు. ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగినట్లుగా జీవో వచ్చింది. దీనిలో ఇంకా ఏమంటున్నారంటే in some instances Secretaries are sending formal requests for filing defamation cases regarding the news items published and telecast...." ఎందుకు ఇంత బాధాకరంగా ఉంది ప్రభుత్వానికి. డిఫమేటరీ అంశమని ఇబ్బందులకు గురవుతున్నారని ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగినట్లుగా చెబుతున్న రిటెన్ ఆర్డర్ ఇది. వారు విత్‌డ్రా చేసుకున్నామంటున్నారు. వారెందుకు విత్‌డ్రా చేసుకుంటున్నారని నేను అడగడంలేదు. వారికి ఇంత బాధ ఎందుకుంది? వారికి బాధ ఉంటే శాసనసభలో చర్చించమనండి. మీడియా వాచ్ పేరుతో పత్రికలను, మీడియావారిని రాయనీయవద్దు, మాట్లాడనివ్వవద్దు అంటే ఎమర్జెన్సీ చీకటి రోజులు ఏమైనాయి? జనతా పార్టీ ఎందుకు అధికారంలోకి వచ్చింది? ఇందిరా గాంధీ ఎందుకు అధికారంనుంచి దిగిపోయింది? దీనిని రాద్ధాంతం చేయవద్దు, ఇష్యూ చేయవద్దని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. సరే, ఏ పరిస్థితుల్లో ఈ జీవో వచ్చిందో వారు చెప్పారు కదా. చర్చ పెట్టమనండి. మీడియాకు సంబంధించిన అంశాలేవో, ఇబ్బందికరంలేని అంశాలేవో చర్చ పెట్టమనండి. ఇష్యూ ఎందుకవుతుంది?

డా.జి.విజయరామారావుః స్పీకర్ సర్, ఇంతకు ముందు శాసనసభ వ్యవహారాల మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు సభకు వెలువడించిన అంశాలు సభను పూర్తి స్థాయిలో తప్పుదోవ పట్టించే విధంగా ఉంది. జీవోలోని అంశాలకూ, వారు వెల్లడించిన వివరణకూ ఎక్కడా కూడా పొంతన లేదు. ముఖ్యమంత్రిగారైతే అసిస్టెంట్ సెక్రటరీ, సెక్రటరీ స్థాయిలో అన్ని జీవోలు జారీ అవుతాయని చెప్పారు. ఈ జీవో కూడా ఆ దిశలోనే వచ్చి ఉంటుందని, ప్రభుత్వానికి ఈ జీవో అంశంపట్ల సరైన సమాచారం లేకుండా వచ్చినట్లు సభలో ఇద్దరూ చెప్పారు. వాస్తవంగా దీనిలో చూస్తే ఈ జీవోను ఇష్యూ చేసినది చీఫ్ సెక్రటరీయే కానీ అసిస్టెంట్ సెక్రటరీ కాదు, జాయింట్ సెక్రటరీ కాదు, డిపార్టుమెంట్ సెక్రటరీ కూడా కాదు. చీఫ్ సెక్రటరీగారు జీవో జారీ చేశారంటే ప్రభుత్వానికి సంబంధం లేకుండా, ముఖ్యమంత్రిగారికి తెలియకుండా, మంత్రులకు తెలియకుండా జీవో ఎట్లా వస్తుంది? ఈ మధ్య కాలంలో ఈ ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంది. ఇందిరమ్మ పేరుమీద అనేక కార్యక్రమాలు తీసుకుంటూ అందులో ఇందిరమ్మ , గృహాలు, పెన్షన్‌లు అంటూ పత్రికల గొంతు నొక్కే విధంగా మీడియా, ప్రసార మాధ్యమాల మీద ఆనాటి చీకటి రోజులను గుర్తుకు తెచ్చుకునే విధంగా జీవో జారీ చేయడంలో ఆలోచన లేకుండా వచ్చిన జీవో కాదు. ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో ముఖ్యమంత్రిగారికి తెలిసి, వారియొక్క పర్మిషన్‌తో, వారి ఆమోదంతో ఇచ్చిన జీవో. ఈనాడు ప్రభుత్వం సభను పూర్తి స్థాయిలో తప్పుదోవ పట్టించింది. ప్రభుత్వం కావాలనే చేసింది.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి)ః అధ్యక్షా, 20వ తేదీనాడు వెలువడిన జీవో ఆర్‌టీ నంబరు.938కు సంబంధించి పెద్దలు శ్రీ రోశయ్యగారు 22 తారీఖునాడు విరమించుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రిగారు

కూడా మా దృష్టికి రాగానే విరమించుకున్నామని చెప్పారు. సమస్య ఏమిటంటే వారు మాకు తెలియకుండానే జీవో జారీ అయిందని వారి మాటల్లో చెప్పినదాన్ని బట్టి అర్థమవుతుంది. ఏదేమైనప్పటికీ ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛను హరించడమంటే ప్రజాస్వామ్యాన్ని హరించడమే అవుతుంది. దీనికి సంబంధించి ఈ జీవో జారీ అయిన తీరుతెన్నులను చూస్తే ఆ జీవోలో పేర్కొన్న విధంగా ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన మీడియా వాచ్ సమావేశమైందని చాలా స్పష్టంగా చెప్పారు. జీవో జారీచేసే అధికారి ఎవరైనప్పటికీ వారికి అంత ధైర్యం ఎక్కడిదని నేను ప్రశ్నిస్తున్నాను. ఆయన ఏరకమైన ధైర్యంతో జీవో జారీ చేశారు. ఛీఫ్ సెక్రటరీగారి పేరుతో అసిస్టెంట్ సెక్రటరీనో, జాయింట్ సెక్రటరీనో ఇస్యూ చేసి ఉండవచ్చు, ఛీఫ్ సెక్రటరీగారు సంతకం చేసి ఉండకపోవచ్చు, మంత్రిగారి దృష్టికి రాకపోయి ఉండవచ్చు అనే అభిప్రాయాన్ని రోశయ్యగారు గానీ, ముఖ్యమంత్రిగారు గానీ చెపుతున్నారు. అధికారులింత సాహసం చేసి ఉంటారనే విషయం ఎవరైనా నమ్ముతారా అని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అందువల్ల ఇలాంటి పరిణామాలకు సంబంధించి మనం ఎటువైపు ఆలోచిస్తున్నాం? శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఈ విధంగా జీవోలు జారీ చేయడం ఏమిటి? ఉపసంహరించుకోవడం ఏమిటి? ఇలాంటి పరిణామాలపైన చర్చిస్తే బాగుంటుందని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.9.00

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Hon'ble Speaker Sir, The G.O.No.938 issued was later withdrawn and the explanation was given by the Government with reasons for the withdrawal of the G.O. It is hard to believe when the Government says that it was not in their notice and that they did not know about this G.O. getting issued. If we have to believe what the Government says that they are not aware of the issuance of G.O., again it reflects on the performance of the Government and the administration. This also clearly speaks of the total collapse of the administration, I would say. The G.Os. are getting issued and the Government is not aware of it. It is such an important thing that it is an attack on the freedom of the press. Now the Government also states that they are enquiring into the matter to find out who were the people behind this. Can the Government say when would the finding come out, how long the Government take to complete the enquiry and whether the report would be received within two or three days. Let the State know it. Let us all know as to who were responsible for this and what action would be taken against them. Such G.Os. go against the freedom of the press. On behalf of our party we condemn such a G.O. being issued.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్) : అధ్యక్షా, రోశయ్యగారు మాట్లాడుతూ వారికి తెలియకుండానే జి.ఓ. ఇష్యూ అయిందన్నారు. ఇది చాలా విచారకరం. అధికార, రాజకీయ వ్యవస్థలు ఆలోచించవలసిన విషయము ఇది. మీకు తెలియకుండానే జి.ఓ రావడం సాధ్యమేనా? అంటే అధికార యంత్రాంగం మీద ప్రభుత్వ అజమాయిషీ లేదా? జి.ఎ.డి. శాఖ ముఖ్యమంత్రిగారి ఆధీనంలోనే ఉంటుంది. మీ సమక్షంలోనే మీటింగ్ జరిగి, నిర్ణయం తీసుకోన్న తర్వాతనే, సాధారణ అధికారి కాదు, స్వయంగా చీఫ్ సెక్రటరీ పేరు మీదనే జి.ఓ. ఇష్యూ అయింది. మరి దీనికి ఎవరు బాధ్యత తీసుకోవాలి? ప్రజాస్వామ్యానికి అసెంబ్లీ దేవాలయంలాంటిది. అటువంటి అసెంబ్లీ ప్రతిష్టకు ఏ విధమైనా హాని జరిగినా, పత్రికా స్వేచ్ఛకు హాని జరిగిన ప్రజాస్వామ్యానికే దెబ్బ . అటువంటి ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత మీ మీద ఉంది. మీ ద్వారా నేను కోరేది ఒకటే--ప్రెస్ వాళ్లపైన, రిపోర్టర్లు పైన, మేనేజ్‌మెంట్ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలంటూ, వారిని ప్రాసిక్యూట్ చేయాలంటూ జి.ఓ. తీసుకుని వచ్చారు. ప్రెస్‌కు సంబంధించినంత వరకు ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్

రిలేషన్స్ డిపార్టుమెంట్ చూస్తుంటుంది. ఇప్పుడు ఈ విధంగా ప్రాసిక్యూట్‌కు అలా చేయడమంటే, ఆ డిపార్టుమెంట్‌ను ప్రాసిక్యూట్ చేసే డిపార్టుమెంట్‌గా మార్చాలనుకుంటున్నారా ఈ జి.ఓ. ద్వారా. అది చెప్పవలసిన అవసరం ఉంది. మీకు తెలియకుండా జి.ఓ. ఇష్యూ అయిందని ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు చెపుతున్నారు. అంటే అది ప్రభుత్వం యొక్క అసమర్థతనా? లేకపోతే అధికారులు చేసిన పొరపాటా? అది తేలాలి అంటే, ఫ్లోర్ లీడర్స్‌తో ఒక కమిటీని వేయండి, అసెంబ్లీ సమావేశాల్ని ఆపేయండి, సెక్రటేరియట్‌కు ఫ్లోర్‌లీడర్స్ అందరం వెళ్లి, ఆ కమిటీలో మేము చర్చించి, నిర్ణయిస్తాము. ప్రభుత్వానికి నిజంగా ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉంటే ఆ పని చేయండి. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్న ఈ దేశంలో , ప్రజాస్వామ్యానికి ఊపిరి పోస్తున్న ఈ యొక్క దేశంలో ఈ విధంగా ప్రెస్ వాళ్ల మీద క్రిమినల్ చర్యలు తీసుకోవడం క్షమించరాని విషయం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం) : అధ్యక్షా, ఇప్పుడే రోశయ్యగారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడిన విషయాలు చూస్తే, ఈ ఇష్యూని వాళ్లు చాలా లైట్‌గా తీసుకున్నట్లుగా కనపడుతోంది. ఈ హౌజ్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఎంత బరితెగించారంటే అధ్యక్షా, నాకు తెలియదు అని మాట్లాడుతున్నారంటే .........

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం )

ఈ హౌజ్‌లో రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఎమ్.ఎల్.ఏ. అయ్యారు. గవర్నర్ దగ్గర ఓత్ తీసుకుని ముఖ్యమంత్రి అయ్యారు. అదే మాదిరిగా మనమంతా ప్రమాణం చేసి ఎమ్.ఎల్.ఏ.లు అయ్యాము. రాగద్వేషాలకతీతంగా వాస్తవాలు చెపుతామని.....

(అంతరాయం )

MR.SPEAKER: Chandrababu Naidu Garu, Leader of the House was very clear.

శ్రీ. ఎన్. చంద్రబాబునాయుడు : వినండి . మీరు వినాలి. ఈ హౌజ్ ద్వారా అసత్యాలు ఏ విధంగా చెపుతున్నారో చాలా స్పష్టంగా అర్థమవుతోంది.

ఈ జి.ఓ.ను 20-2-07వ తేదీన అంటే రెండు రోజుల మునుపు ఇష్యూ అయింది. స్పెషల్ కమీషనర్, ఐ అండ్ పి.ఆర్. 19-10-2006 అడిషనల్ సెక్రటరీ, జి.ఏ.డి.కి పంపిస్తే, 20వ తేదీనే జి.ఓ. ఇష్యూ చేశారు. దానిని ఇష్యూ చేసింది ఎవరు? సాక్ష్యాత్తు ఛీఫ్ సెక్రటరీ. ఛీఫ్ సెక్రటరీ జి.ఓ.ను ఇష్యూ చేస్తే, ముఖ్యమంత్రి మాట్లాడుతారు-- నాకు ఏ మాత్రం తెలియదు, తెలిసిన వెంటనే నేను క్యాన్సిల్ చేశానని. నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను-- ఈ రోజు ఈ సభ ద్వారా ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది. రోశయ్యగారికి ఈ జి.ఓ. చాలా ఆర్డనరీ జి.ఓ.గా కనిపిస్తోంది. పత్రికా స్వాతంత్ర్యాన్ని, వాక్ స్వాతంత్ర్యాన్ని పూర్తిగా హరించే విధంగా, పత్రికల నోరు నొక్కే విధంగా ఈ జి.ఓ.ను ఇష్యూ చేశారు. అందుకనే ఇక్కడ చూస్తే ..............

MR.SPEAKER: 'G.O. has been withdrawn' అని చెప్పారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ నాయకుడికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలంటూ అంతరాయం కల్గించసాగారు)

SRI N.CHANDRABABU NAIDU: What is the intention? Why has it come? ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారు? అది కూడా చెప్పాలి కదా ! వారు ఇచ్చారు. ఎప్పుడూ హుందాగా ఉండే ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు--నాకు తెలియకుండానే జరిగిందని. ఆయనకు తెలియకుండా ఇంత భయంకరమైన జి.ఓ.ను జారీ చేసి ఉంటే, ఆ అధికారి సర్వీసులో ఒక్క నిమిషం కూడా ఉండటానికి అర్హుడు కాదు మీకు తెలియకుండా చేస్తే .....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి హర్షాతిరేకం)

ఒకవేళ ముఖ్యమంత్రిగారు చేతకానితనంతో ఆ సీట్లో ఉంటే, ఆయన ముఖ్యమంత్రిగా ఉండటానికి అర్హుడు కాదు. వెంటనే రాజీనామా చేయాలి.....

(పాలకపక్ష సభ్యుల నుండి అంతరాయం )

MR.SPEAKER: That is enough.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : నో .....మీరు వినాలి. ఎవరు తప్పు చేశారో ఈ హౌజ్‌కు తెలియవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి తప్పు చెపుతున్నాడా? లేకపోతే, ప్రభుత్వానికి తెలియకుండా ఆ అధికారి జి.ఓ.ను జారీ చేశాడా? ఒకవేళ ఆ విధంగా చేసినట్లయితే ఆ అధికారిని వెంటనే డిస్‌మిస్ చేయవలసిన అవసరం ఉంది. ఒకవేళ ముఖ్యమంత్రి తప్పు చేస్తే, ముఖ్యమంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేసి, ప్రజలకు క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉంది.....

MR.SPEAKER: You have made your point. We will leave it here.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అంత సీరియస్ అయితే ఎట్లా? ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూనీ చేస్తూ ఉంటే, మేము ఇక్కడ ప్రేక్షకుల్లాగా కూర్చోవాలా?

MR.SPEAKER: No more discussion. ఒక నిమిషం వినండి. Will you please listen to me? చంద్రబాబునాయుడుగారు మీరు వినాలి. The matter came up through adjournment motion and the adjournment motion has been disallowed. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌అలౌ అయిన తర్వాత, గవర్నమెంట్ రీయాక్ట్ కావాలంటే Government reacted to it. గవర్నమెంట్ చెప్పింది జి.ఓ.ను విత్‌డ్రా చేశాము, దీనిపైన ఎంక్వయిరీ జరిపిస్తామని. దాని తర్వాత, మీరంతా మీ మీ అభిప్రాయాలు చెప్పారు. నార్మల్‌గా అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద ఈ విధంగా చర్చనే జరగదు. అయితే సీరియస్ ఇష్యూ అన్నారు కాబట్టి, I have allowed it. మీ మీ అభిప్రాయాలు చెప్పారు. We will leave the matter here.

(ఈ దశలో శ్రీ కన్నా లక్ష్మినారాయణ మాట్లాడటానికి ప్రయత్నించారు)

మినిస్టర్‌గారూ, కూర్చోండి. Enquiry has been ordered. So we will leave it here. Now that is enough. చర్చ కావాలంటే, మీరు నాకు నోటీసు ఇవ్వండి. I will allow discussion.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : వినండి., ఈ జి.ఓ.లో చాలా విషయాలున్నాయి....

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, మీరు డిబేట్ అలౌ చేస్తున్నారా? Under what rule Sir? I am on a point order.

(అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : నన్ను చెప్పనీయండి...

MR.SPEAKER: There is no debate. He will conclude. మీరు కన్‌క్లూడ్ చేయండి.

SRI N.CHANDRABABU NAIDU: "Government, after careful examination, hereby accord permission to Special Commissioner...

MR.SPEAKER: The matter has already been read out. I am not allowing.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : జి.ఓ. యొక్క ఇంటెన్షన్ చెప్పనీయండి.

MR.SPEAKER: Please listen to me. మీరు మధ్యలో వచ్చారు కాబట్టి I am enlightening you. Please listen to me. You cannot pressurize the Chair.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం కల్గిస్తూ, వెల్ దగ్గరకు వచ్చారు)

I am only trying to facilitate. మీరు దయచేసి వినాలి. దీనిపైన నేను చర్చకు అలౌ చేయడం లేదు. చర్చ కొరకు నేను సమయం కేటాయిస్తాను. అప్పుడు చెప్పండి. You give me a notice. I will allow discussion. కాని అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్అలౌ అయిన తర్వాత, మళ్లీ దాని మీద డిస్కస్ చేయడం సరికాదు అన్నది సాంప్రదాయం. సాంప్రదాయం ప్రకారం నోటీసు ఇవ్వండి. దానికి టైమ్ కేటాయిస్తాను. అయితే ఇప్పుడు చర్చ కావాలంటే, we will have a discussion. If you want a discussion, you give me a notice. We will have a discussion.

ఉ.9.10

ఏది చర్చించాలన్నా, రూల్ ఒకటి ఉండాలి కదా! అట్లా కాకుండా, ఎవరికి వాళ్లం మాట్లాడుకుని కూర్చొంటాము అంటే సమస్య పరిష్కారం కాదు కదా ! దీనికి పరిష్కారం కావాలంటే, మీకు డిస్కషన్ కావాలంటే, it has to be under certain rule. దానికి టైమ్ కేటాయించి, we will take it up. All the Floor Leaders have made their suggestions and the Government has made its stand clear. We will leave it here.

(డా.ఎన్. జనార్ధన రెడ్డి నుండి తీవ్ర అంతరాయం)

Please sit down.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : మీరు ప్రతిపక్షం గొంతు కూడా నొక్కుతున్నారు....

MR. SPEAKER: This is not proper. మీరు చర్చించాలంటే చర్చించండి. కాని దాన్ని ఒక రూల్ కింద టేకప్ చేద్దాము. మీరు ఇప్పుడే చర్చిస్తామంటే, ఆ చర్చను ఏ రూల్ కింద రికార్డు చేయాలో చెప్పండి. Chandrababu Naidu Garu, I am only suggesting it to you.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఎందుకంటే, ఈ జి.ఓ. ఇచ్చిన విధానాన్ని చూసినట్లయితే...

(పాలకపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడండి చంద్రబాబునాయుడుగారూ....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ప్రభుత్వ వైఖరి ఎలా ఉందంటే, దొంగతనం చేశాము, అయితే దొంగ సొత్తు తిరిగి ఇచ్చేశాం, నేరం మాఫీ చేసేశాం అని చెప్పే ప్రయత్నంలో ఉంది ఈ ప్రభుత్వం .......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడండి చంద్రబాబునాయుడుగారూ......

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఏమిటి అధ్యక్షా ఇది? నేను ముఖ్యమంత్రిగారిని, ఈ ప్రభుత్వాన్ని అడిగేది--మీడియా వాచ్ అని ఒకటి పెట్టారు. పేరు కూడా ఎంత భయంకరంగా పెట్టారో చూడండి అధ్యక్షా --మీడియా వాచ్ అని. ఏయే పేపర్లో, ఏయే ఎలక్ట్రానిక్ మీడియాల్లో ఏమేమి వస్తున్నది, ఎట్లా యాక్షన్ తీసుకోవాలి అనే దాని కోసం ఈ మీడియా వాచ్ పెట్టారు. ఆ మీడియా ......

(పాలకపక్షం నుండి అంతరాయం)

MR. SPEAKER: I am not allowing discussion on the subject. We will end it now. ఏమిటండీ ఇది? మీరు నోటీసు ఇవ్వమని చెప్పాను కదా! మీరు వివరంగా మాట్లాడటానికి సమయం ఇస్తాను. అప్పుడు మాట్లాడండి అని చెప్పాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి అంతరాయం కల్గించసాగారు)

What is this behaviour? I have told you very clearly to give notice under certain rule. Do you want me to allow a discussion? What is that frustration? When I am repeatedly telling you, can't you listen to me properly? Now, I will not allow discussion on it. You give me notice.

(INTERRUPTIONS)

You cannot threaten the chair like that. You give me notice and then I will allow a discussion on the subject. It is not proper. మీరు మాట్లాడండి. కాని నోటీసు ఇవ్వండి. అరగంట కాదు , రెండు గంటల సేపు మాట్లాడండి. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్అలౌ అయిన తర్వాత, నేను మాట్లాడుతాను, నేను మాట్లాడుతాను అని అంటారేమిటి? It is not proper. మీరు నాకు నోటీసు ఇవ్వండి. అప్పుడు పది నిమిషాలు కాదు, రెండు గంటలు మాట్లాడండి. కాని ఆ చర్చ ఒక రూల్ కింద జరగాలి కదా! రూల్ లేదు, ఏమి లేదు, నేను మాట్లాడుతూ పోతాను అంటే ఎట్లా? This is not good. This is a very bad behaviour. I am sorry; I am not allowing this.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

The House is adjourned for fifteen minutes.

(Then the House adjourned at 9.13 a.m., for fifteen minutes)

(విరామనంతరం సభ తిరిగి ఉదయం **10**గం **.45** ని.లకు ప్రారంభమయింది)

(అధ్యక్షస్థానంలో గౌ.సభాపతి ఉన్నారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము – 1)

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము – 2)

MR.SPEAKER: All the questions are deemed to have been answered except the postponed questions which are requested by the Members concerned. Short Notice Questions are also postponed. Now we will take-up the Rule 74.

## సభా కార్యక్రమము

(ప్రతిపక్ష సభ్యుల నుండి. అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య : జి.ఓ. జారీ చేసిన అధికారిని సస్పెండ్ చేయమని చెప్పండి అధ్యక్షా.

శ్రీ చాడ వెంకట రెడ్డి : ఆ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి.

మిస్టర్ స్పీకర్ : గౌరవ ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడాను. As far as this issue is concerned, as there is no unanimity among the parties and if you all still want to discuss it, I request you to please avail the various options which are before you by giving a prior notice.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : Unanimity ఎందుకు లేదు? ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఆ రూల్ కింద మీరు ఈ అంశాన్ని చర్చించాలనుకుంటే you please give me a notice under relevant rule so that I will examine and allow you to discuss by fixing the time. ఇందులో రెండవ ఒపీనియన్ లేదు. మీకు ఆ ప్రొవిజన్స్ ఉన్నాయి. వాటిని ఉపయోగించుకోండి.

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీరు దీనిపైన చర్చించాలంటే, ఎస్...మీరు చర్చించండి. కాని మీరు నాకు నోటీసు ఇవ్వండి. మొదటి అవకాశంలోనే అడ్మిట్ అవుతుంది. ఈరోజున మిగతా అంశాలు కూడా లిస్టు అయ్యాయి. Please cooperate with the Chair.

(అంతరాయం)

నర్సింహయ్యగారూ, మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద ఒక రౌండ్ ఇక్కడ మాట్లాడారు. లోపల కూడా మాట్లాడారు. నేను మీతో మాట్లాడాను. ఇప్పుడు కూడా చెపుతున్నాను. మీరు లేవనెత్తిన అంశాన్ని చర్చించాలనుకుంటే, తప్పనిసరిగా మీ పార్టీకి అవకాశం వస్తుంది. దాని కింద మీరు నాకు నోటీసు ఇవ్వండి. Now we will leave it there.

(ప్రతిపక్షసభ్యుల నుండి అంతరాయం)

I have to conduct the business according to certain rules of procedures. గవర్నమెంట్ సైడ్ నుండి వాళ్ల వర్షన్ చెప్పారు. They said that they have cancelled the concerned G.O. and would initiate immediate necessary enquiry. If you still want to discuss the issue, you please avail the options and at the very first available opportunity itself, I will admit and allow you all to discuss. ఈ రోజు లిస్టు అయిన ఎజెండా ప్రకారం పోవాలి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. ప్రజాస్వామ్యం ఉండబట్టే మీరు అక్కడ కూర్చొన్నారు, మేము ఇక్కడ ఉన్నాము. ప్రజాస్వామ్యమే లేకపోతే మనమెవరం లేము.

MR.SPEAKER: Let us not further waste our time. I am appealing to all the Members to kindly cooperate with the Chair. మీ మీ పార్టీలకు అవకాశాలు వస్తాయి. కాబట్టి మీరంతా కలిసి give a notice, accordingly I will allow you to discuss.

ఉ.11.00

Now nothing more on that issue. బడ్జెట్ పైన 3వ రోజు. నిన్న చర్చ జరగలేదు. అపోజిషన్ తరపున వారు ఇనీషియేట్ చేశారు. తర్వాత సభ్యులు మాట్లాడలేదు. బడ్జెట్ పైన మాట్లాడే అవకాశం ఈ రోజు ఉంటుంది. దయచేసి దానిని ఉపయోగించుకోండి. బడ్జెట్ పైన మాట్లాడండి. వేరే అంశం పైన చర్చ కావాలంటే నోటీస్ ఇవ్వండి. I will go according to the listed agenda.

గఫూర్ గారూ, మీరు స్పెసిఫిక్‌గా నోటీసు ఇవ్వండి. definitely I will allow you to discuss. రూల్సు, ప్రొవిజన్సు అనేకం ఉన్నాయి. ఉపయోగించుకుని నోటీసు ఇవ్వండి. ఏ రూలు కింద ఇవ్వాలో కావాలంటే నన్ను కలవండి. చెబుతాను. This house has to run according to certain rules and regulations. వినండి. వేరే రూల్ కింద అలవ్ చేస్తాను. నోటీసు ఇవ్వండి.

విజయరామారావు గారూ, దీనిలో వేరే యాంబిగ్యూయిటీ ఏం లేదు. ఈ అంశాన్ని చర్చించాలంటే చర్చించండి. ఆ రూల్ కింద వస్తే we will take up. Now we will take up Rule 74. If you do not want to participate in the discussions, then I will leave it to you. I am appealing to all the Members to kindly cooperate with the Chair. Already we have lost two and half hours time of this House.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, ...

( ఈ దశలో గౌరవ ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్లి అంతరాయం కలిగించారు.)

మిస్టర్ స్పీకర్ : మీరు నోటీసు ఇస్తే నోటీసు మీద మాట్లాడే అవకాశం మీకుంటుంది. I am very sorry. It is not good on the part of the Floor Leaders. I request you to please resume your seats.

(Interruptions)

The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 26th February, 2007.

(The House then adjourned at 11.04 a.m. to meet again at 8.30 a.m. on Monday, the 26th February, 2007. )